
94406 62699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2019-21

'MEDIA IMPACT ON PRESENT DAY EDUCATION'
పై టాపిక్‌తో త్వరలో మీముందుకు 'రాజధాని వార్తలు' 4వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక రానుంది. ఈ సంచికలో భాగస్వామ్యం అయ్యేందుకు సంప్రదించండి.
బోస్ : 94406 62699,
రాజ్ : 98480 89624,
కె.ఆర్ : 92477 28864

# రాజధాని వార్తలు
RAJADHANI VARTALU




అమరావతి సంపుటి : 4 సంచిక : 52, పేజీలు 4, వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సెప్టెంబర్ సోమవారం 30 - ఆదివారం 6 అక్టోబర్, 2019
Amaravati Volume : 4 Issue : 52, Pages 4, Rate : 2.00 ANDHRA PRADESH CAPITAL'S FIRST TELUGU WEEKLY September Monday 30- Sunday 6 October, 2019

వివరాలు 2లో...

మహాత్మాగాంధీ స్ఫూర్తి శిరోధార్యం

వివరాలు 3లో...

ఎలక్ట్రిక్ వాహనాలకు రాజధానిగా ఏపీ!

వివరాలు 3లో...

దుర్గమ్మ నమోస్తుతే

వివరాలు 4లో...

ఎయిమ్స్ మంగళగిరి


'గ్లోబల్ గోల్‌కీపర్' అవార్డును బిల్ గేట్స్ నుండి అందుకుంటున్న ప్రధానమంత్రి మోడీ

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధానికి సీఎం ఆదేశాలు

**రాజధాని వార్తలు, అమరావతి :** కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణకై... సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం విషయమై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అటవీ, పర్యావరణ శాఖలపై గురువారం ఆయన సమీక్ష నిర్వహించారు. తాడేపల్లిలోని తన కార్యాలయంలో నిర్వహించిన ఈ సమీక్షలో రాష్ట్రంలో అడవుల పెంపకం, కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణలపై సీఎం జగన్ సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.."పరిశ్రమల కాలుష్యాన్ని తొలగించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. లక్ష టన్నుల వ్యర్థాలు ఫార్మా



కంపెనీ నుంచి వస్తే అందులో సుమారు 30 శాతం మాత్రమే శుద్ధిచేస్తున్నారు. మిగతా 70 శాతం వాతావరణంలోకి వదిలేస్తున్నారన్న సమాచారం అందింది. హేచరీ జోన్‌గా ప్రకటించిన ప్రాంతాల్లో గతంలో ఫార్మా కంపెనీలకు అనుమతి ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హేచరీ జోన్‌గా ప్రకటించిన తర్వాత ఆ ప్రాంతాల్లో ఫార్మా కంపెనీలకు ఎలా అనుమతి ఇచ్చారో అర్థంకావడం లేదు. ఫార్మా కంపెనీల కోసం ఇప్పటికే మనం ఫార్మాసిటీలను ఏర్పాటు చేశాం. అక్కడే వాటిని పెట్టుకునేలా వారికి అనుతులు ఇవ్వాలి" అని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. "ఏపీ నుంచి పెద్ద ఎత్తున సముద్రపు ఉత్పత్తులు

- మిగతా 2 లో



## గవర్నర్ ను కలసిన విజయసాయి రెడ్డి

**రాజధాని వార్తలు, న్యూఢిల్లీ :** ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ గౌరవ శ్రీ బిశ్వ భూషణ్ హరిచందన్ ను ఆంధ్ర ప్రదేశ్ భవన్ అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలసిన పార్లమెంట్ సభ్యులు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన శ్రీ వి. విజయసాయి రెడ్డి

## 'హికా' తుపాను హెచ్చరికలు

**రాజధాని వార్తలు, అమరావతి :** ఇప్పటికే భారీ వర్షాలతో సతమతమవుతున్న తెలుగు రాష్ట్రాలకు మరో పిడుగు వార్త, హికా తుపాను.. దక్షిణ భారతదేశంలో బీభత్సం సృష్టించేందుకు సిద్ధమైంది. రాగల 24 గంటల్లో.. ఏపీ, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఐయండి హెచ్చరించింది. వీటితో పాటు దేశవ్యాప్తంగా 17 రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. హికా తుపాను ప్రభావంతో.. అరేబియా తీరంలో గంటకు 75 నుంచి 85 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపారు. మత్స్యకారులెవరూ.. చేపల వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరించారు. రాగల 24 గంటల్లో ఏపీ, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ హెచ్చరించింది. మరో.. 48 గంటల్లో తమిళనాడు, కర్ణాటక, పుదుచ్చేరి, కేరళలోనూ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. యూపీ, రాజస్థాన్, విదర్భ, చత్తీస్‌ఘడ్, బెంగాల్‌లో కుంభవృష్టి కురుస్తుందని తెలిపారు. అసోం, మేఘాలయ, మహారాష్ట్ర, గోవాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఆలిండియా వార్నింగ్ బులెటిన్‌లో.. వాతావరణశాఖ తెలిపింది.

# ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి...



**- గ్రామ స్వరాజ్య స్థాపనకే క్షేత్రస్థాయిలో సచివాలయ వ్యవస్థ**
**-సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ డా.టి.వి.కె.రెడ్డి**

**రాజధాని వార్తలు, విజయవాడ :** గాంధీజీ ఆశయాలైన గ్రామ స్వరాజ్యం తీసుకురావడానికి ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల ఏర్పాటు చేయడం జరుగుతోందని సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ డా.టి.వి.కె.రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం ఆక్టోబర్ నెలలో కొత్తగా అమలు చేయనున్న గ్రామకార్యదర్శుల వ్యవస్థ, రైతు భరోసా, వై.యస్.ఆర్ చేయూత, కంటివెలుగు తదితర కార్యక్రమాలపై విస్తృత ప్రచారం చేయాలని కమీషనర్ సూచించారు. మంగళవారం ఆర్టీసీ కాంప్లెక్స్ పరిపాలన భవన ప్రాంగణం నుంచి 13 జిల్లాల సమాచార పౌరసంబంధాల శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, ప్రాంతీయ సమాచార ఇంజనీర్లు, ఉపసంచాలకులు, సహాయ సంచాలకులు, డిపిఆర్వోలు, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో వీడియో కాన్ఫరెన్స నిర్వహించారు. ఈ సందర్భంగా

- మిగతా 2 లో

# పెట్టుబడులకు అపారమైన అవకాశాలు



- ప్రభుత్వ పరంగా అన్ని విధాలా సహకారం
- పెట్టుబడులు పెట్టండి - ఆర్థిక శాఖామంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి


- మిగతా 2 లో







# ఎస్ఆర్ఎంలో టెక్ ఫెస్ట్-2019




**రాజధాని వార్తలు, అమరావతి :** ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో ఈ నెల 28,29 తేదీల్లో 'టెక్ ఫెస్ట్-2019'ను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ ఫెస్ట్‌కు దాదాపు 10 ఇంజనీరింగ్ కాలేజీలు, యూనివర్సిటీలకు చెందిన విద్యార్థులు హాజరవుతున్నారు. 28వ తేదీన టెక్‌ఫెస్ట్-2019ను ఇస్రో మాజీ ఛైర్మన్ పద్మశ్రీ డాక్టర్ ఏఎస్ కిరణ్‌కుమార్ ప్రారంభించనున్నారని ఎస్ఆర్ఎం యూనివర్శిటీ ప్రొ.విసి.డా.నారాయణ తెలిపారు. 29న ఉదయం 10 గంటలకు యూనివర్సిటీ విద్యార్థిని తాతినేని శ్రేయ గిన్నిస్ వరల్డ్ రికార్డుకు తన స్ప్రెసెస్‌తో పెయింట్ చేస్తోంది. 680 చదరపు అడుగుల విస్తీర్ణంలో తన పెయింటింగ్‌ను చిత్రీకరించనుంది. అదే రోజు సాయంత్రం 4 గంటలకు విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ శ్రీ చల్లా మధుసూదనరెడ్డి హాజరవుతున్నారని తెలిపారు.

## 7500 కోట్ల నష్టం చేకూర్చారు : చంద్రబాబు



**రాజధాని వార్తలు, అమరావతి :** పోలవరం ప్రాజెక్టులో దోపిడీకి వైసీపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపించారు. రివర్స్ టెండరింగ్ ద్వారా రూ. 750 కోట్లు ఆదా చేశామని చెప్పుకుంటూ... రూ. 7500 కోట్ల నష్టాన్ని చేకూర్చారని చెప్పారు. పోలవరం పనులకు గతంలో ఎక్కువ కోట్ చేసిన మేఘా సంస్థే ఇప్పుడు తక్కువ ధరను కోట్ చేసిందని తెలిపారు. ఎలెక్ట్రిక్ బస్సులకు సంబంధించి క్విడ్ ప్రోకోలో భాగంగానే ఇది జరిగిందని ఆరోపించారు. మేఘా కంపెనీకి ఎలక్ట్రిక్ బస్సులు ఇచ్చేందుకు నిబంధనలు ఒప్పుకోవంటూ సురేంద్రబాబు అడ్డుపడితే... ఆర్టీసీ ఎండీ పదవి నుంచి ఆయనను తప్పించారని విమర్శించారు. గోదావరిలో మునిగిన బోటును ఇంతవరకు తీయలేకపోయారని... ఓ ప్రైవేటు సంస్థ ముందుకు వచ్చినా, దానికి అనుమతి ఇవ్వడం లేదని మండిపడ్డారు. తిరుమలను వివాదాలకు కేంద్రంగా మార్చారని చెప్పారు. అన్నింటిపై పోరాడుదామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

రాజధాని వార్తలు కలం

## ఓర్పు, నేర్పు – విజయం !

ఎవరైనా, ఏదైనా సాధించాలని లక్ష్యం పెట్టుకుంటే ఓర్పు, నేర్పు ఎంతో అవసరం. లక్ష్యసాధన దిశలో అనేక ఆటంకాలు ఏర్పడవచ్చు. ప్రక్కన స్నేహితులతో సహా అనేకమంది ఆటంకాలు సృష్టించనూవచ్చు. మారుతున్న నవ సమాజంలో మోసంతోనే బ్రతుకు దామనుకుంటున్న కుటిల మనస్కులు మిమ్మల్ని మనో వేదనకు గురి చేయవచ్చు. వారు సాధించలేనిది మీరు సాధిస్తుంటే లేక విజయాలవైపు మీరు ప్రయనిస్తుంటే ఖచ్చితంగా మీపై అసూయతో ఎంతటి దారుణానికైనా ప్రయత్నించవచ్చు. అయితే నిశ్చిత పరిశీలన ఓర్పు, నేర్పుతో మన చుట్టూ ఉండే కుటిల మనస్కులను దూరంగా పెట్టవచ్చు. కాని శత్రువులుగా మార్చుకోవద్దు. ఒక ఉదాహరణ ఇక్కడ స్పష్టంగా చెప్పుకోవచ్చు. జగన్ ప్రభుత్వం అవినీతిరహితంగా గొప్పపాలన అందించాలనుకుంది. ఆదిశగా అనేక సంస్కరణలు చేపట్టింది. పోలవరం ప్రాజెక్టు కావచ్చు, విద్యుత్తు పి.పి.ఏలు కావచ్చు, రాజధాని అమరావతి కావచ్చు, గ్రామ సచివాలయ ఉద్యోగులను నియమించటం కావచ్చు, మంత్రులలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు పెద్దపీట వేయటం కావచ్చు, ప్రాజెక్టులు పనులలో మహిళలకు ప్రాధాన్యం ఇవ్వటం, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు 50 శాతం పనులు కేటాయించటం గానీ, అమ్మఒడి పథకం గానీ, రైతుభరోసా పథకం గానీ, వృద్ధాప్యపెన్షన్ గానీ, ఇసుక పాలసీ గానీ, ఇవన్నీ పారదర్శకంగా జరగాలని ముఖ్యమంత్రి దీక్షభూనారు. అయితే ప్రతీ పథకంలో కావాలని తప్పులు చూపెట్టడం, ఆ సత్య ఆరోపణలు చేయటం ప్రతిపక్షానాయకులకు గానీ, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాకు,సోషల్ మీడియా కామెంట్‌టర్లకుగానీ సరైంది కాదు. ముఖ్యంగా అనేక మంది సోషల్ మీడియాలో తమతమ కుటిల అభిప్రాయాలను చెప్పటం ఏమాత్రం మంచిది కాదు. వీరంతా కనీసం ఓర్పు, నేర్పు లేకుండా అమాంతం ప్రభుత్వం పై బురద జల్లడం ఏమాత్రం అభినందించదగినది కాదు. అనేక అసత్య ప్రచారాలు చేయటం ఏమాత్రం భేషజం లేకుండా చేయటం మన వ్యక్తిక్త్వానికి మంచిదికాదు. వైయస్సార్ సీపీ 100 రోజుల పాలన చూసినట్లైతే ఎన్నో సంస్కరణలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. పూర్వ ప్రభుత్వాల 100 రోజుల పాలనతో జగన్ 100 రోజుల పాలన మెరుగైందిగా సామాన్య ప్రజల అభిప్రాయంగా ఉంది. అయితే ఓర్పు, నేర్పు లేని నాయకులు తమ అనుకూల మీడియాతో సొంత డప్పు కొట్టుకుంటున్నది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లటానికి ప్రభుత్వ సమాచార విభాగం కృషిచేస్తుంది. అదిచాలదనే చెప్పాలి. ఎందుకంటే కొంతమంది మెయిన్ స్ట్రీం మీడియా కావాలని కాలికి బలపంకట్టుకుని ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నది. దీన్ని అధికమించడానికి ప్రభుత్వం ఒక బలవంతమైన సమాచార వ్యవస్థను ఏర్పాటు చేయాలి. దురదృష్టమంటే తటస్థగా, నిర్భయంగా, నిజాన్నే చెప్పవలసిన మీడియాలో కొంత మంది అసత్యాలను సత్యాలుగా ప్రచారం చేస్తున్నారు. అధికార దాహంతో కనీసం ఏ కొంచెం ఓర్పు లేకుండా స్వప్రయోజనాలే ముఖ్యంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అలాగే కొన్ని ఛానళ్లు కూడా అసత్య పథంలో బాకాలు కొట్టుతున్నారు. ఏదిఏమైనా కొంచెం ఓర్పుతో, నేర్పుతో ప్రజలు, ప్రతిపక్ష నాయకులు, అధికారులు ఉండి ప్రభుత్వ పథకాలను సమయస్ఫూర్తితో అమలుపరిస్తే స్వత్ఫలితాలు వస్తాయి. విజయం చేకూరుతుంది.

**ఎప్పుడు సంపద గలిగిన**
**నప్పుడు బంధువులు వత్తురు యెట్లన్నన్**
**తెప్పలుగ జెరువు నిండిన**
**గప్పలు పదివేలు జేరు గదరా సుమతీ !**

## ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి...

**(మొదటిపేజీ తరువాయి)**
డా.టి.వి.కె.రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులలోనే ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడమే కాకుండా గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ ద్వారా 1,26,728 మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ ద్వారా నిరుద్యోగ సమస్యను తగ్గించడంతో పాటు సంక్షేమ పథకాలను పారదర్శకంగా, జవాబుదారీతనంతో పేద ప్రజలకు వారి ఇంటి గుమ్మం వద్దే అందించాలనే సదుద్దేశంతో పారదర్శకంగా భర్తీ ప్రక్రియను వేగవంతంగా చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను, ఉద్దేశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లడంలో సమాచార శాఖ క్షేత్రస్థాయి అధికారులు వివిధ కథనాలతో పత్రికా ప్రకటనలను జారీ చేయాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేసే గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా 11,158 గ్రామాలలోను, పట్టణ ప్రాంతాలలోని 3,786 వార్డు సచివాలయాలలోను కొత్తగా ఉద్యోగ నియామకాలు జరుగుతున్నాయన్నారు. ఈ గ్రామ సచివాలయాల ద్వారా **35 రకాలైన పౌరసేవలు ప్రజల గుమ్మం వద్దకే అందించడం** ప్రత్యేకత సంతరించుకున్నదన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో అధికారులు చొరవ చూపాలన్నారు.


అక్టోబర్ 2 నుండి గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు సేవలు అందుబాటులోకి రానున్నాయని టి.వి.కె.రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం ఏమేమి పథకాలు అమలు చేయడం జరుగుతుందో సంబంధిత శాఖ అధికారులతో కలెక్టర్ల ద్వారా సమావేశాలు ఏర్పాటు చేసి వాటి వివరాలను ప్రజలకు చేర్చాలన్నారు. అక్టోబర్ 15న రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని, అక్టోబర్ 4 నుండి వై.యస్.ఆర్ చేయూత క్రింద ఆటోడ్రైవర్లకు రూ.10 వేలు ఆర్థిక చేయూతను అందించడం జరుగుతోందన్నారు. అదే విధంగా కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి పరీక్షలను పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతోందని ఇందుకు సంబంధించిన డేటాను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారుల నుండి సేకరించి ప్రచారాన్ని నిర్వహించాలన్నారు. ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖుల పర్యటనల సందర్భంలో ప్రత్యక్ష ప్రసారాల ద్వారా, సామాజిక మాధ్యమాల ద్వారా ఎప్పటికప్పుడు వాటి వివరాలను ప్రజలకు చేర్చాలని సూచించారు. త్వరలోనే జిల్లాలకు ఒక పిఆర్‌వోను, ఒక ఫోటోగ్రాఫర్‌ను, ఒక వీడియోగ్రాఫర్‌ను, ఒక సాంకేతిక సహాయకుడిని నియమించడం జరుగుతుందన్నారు. ఇటీవల రాష్ట్రంలో కురిసిన వర్షాలు, ప్రాజెక్టుల ప్రస్తుత స్థితి వంటి అంశాలపై కమీషనర్ అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి విపత్తుల సమయంలో అధికారులు ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలు ప్రభుత్వం ఎప్పటికప్పుడు జారీ చేసే హెచ్చరికలను ప్రజలకు చేర్చాల్సిన అవశ్యకత ఉందని తెలిపారు.

స్పందన కార్యక్రమంలో భాగంగా వృద్ధ కళాకారుల ఫించన్లకు సంబంధించి ఎక్కువ ఫిర్యాదులు అందుతున్నాయని వాటిని సత్వరం పరిష్కరించడంలో జిల్లా కలెక్టర్లతో చర్చించి ఫించన్ల మంజూరు చొరవ చూపాలని కమీషనర్ డా.టి.వి.కె.రెడ్డి అన్నారు. స్పందనలో భాగంగా వచ్చే ఫిర్యాదులపై తక్షణం స్పందించాలని వాటి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. విజయగాధలు, కధాత్మకవ్యాసం, ప్రజాస్పందనల పై ఎప్పటికప్పుడు నివేదికలను సమర్పించడంతో పాటు వాటిని పత్రికల్లో ప్రచురణకు చొరవ చూపాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్టీసి పరిపాలన భవన సముదాయం నుండి ప్రధాన సమాచార ఇంజనీర్ ఓ.మధుసూదన్, జాయింట్ డైరెక్టర్లు పి.కిరణ్‌కుమార్, టి.కస్తూరి, ఏడి లీలావతి తదితరులు హాజరవ్వగా, విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్జేడి ఎల్.స్వర్ణలత, డిడి మెహాబూబ్‌బాషా, ఏడి కె.సదారావు, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రమణారావు తదితరులు హాజరయ్యారు.

# మహాత్మాగాంధీ స్ఫూర్తి శిరోధార్యం

**71వ జయంతి సందర్భంగా ప్రత్యేక వ్యాసం**





మోహన్ దాస్ కరంచంద్ గాంధీ భారతీయులచే ఆదరింపబడుతున్న ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు. ప్రజలు ఆయనను జాతిపితగా గౌరవిస్తారు. ఆయన 1869 అక్టోబరు 2న పోరుబందరులో జన్మించారు. నీతి నిజాయితీలకు దర్పణంగా నిలిచిన మన రెండవ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రికూడా అక్టోబరు 2నే జన్మించడం కాకతాళీయం. గాంధీ నమ్మే సిద్ధాంతాలు సత్య, అహింస. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము ఆయన ఆయుధాలు. 20వ శతాబ్ధిలోని రాజకీయ నాయకులలో అత్యధికంగా మానవాళిని ప్రభావితం చేసిన రాజకీయ నాయకునిగా అనేక సర్వేలు గుర్తించాయి. అన్ని మతాలు, కులాలు ఒకటే అని చాటే ఆ మహాత్ముడు రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించాడు. సత్యాగ్రహము, అహింస పాటించడానికి ఎంతో ధైర్యం కావాలని బోధించాడు. న్యాయవాద విద్యను అభ్యసించిన గాంధీకి 1893లో దక్షిణాఫ్రికాలోని నాటల్‌లోని ఒక న్యాయవాద కంపెనీలో సంవత్సరం కాంట్రాక్టు లభించింది. సంవత్సర కాలపరిమితితో కూడిన ఆ కాంట్రాక్టు కోసం దక్షిణాఫ్రికా వెళ్ళిన గాంధీ అక్కడే 21 సంవత్సరాలు గడిపాడు. 1914లో గాంధీ భారతదేశానికి తిరిగి వచ్చాడు. భారతదేశంలో స్వాతంత్ర్యోద్యమం అప్పుడే చిగురు వేస్తోంది. భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలలో గాంధీ పాల్గొనసాగాడు. కేవలం తెల్లవాడు కానందువల్ల రైలు బండి మొదటి తరగతిలోంచి నెట్టివేయడం, హోటళ్ళలోకి రానివ్వకపోవడం వంటి జాతి వివక్షతలు ఆయనకు సమాజంలోని అన్యాయాలను కళ్ళకు కట్టినట్లు చూపాయి... వాటిని ఎదుర్కోవలసిన బాధ్యతను గ్రహించి ఎదుర్కొని పోరాడే పటిమను ఆయన నిదానంగా పెంచుకున్నాడు. ఒక విధంగా భారతదేశంలో నాయకత్వానికి ఇక్కడే బీజాలు మొలకెత్తాయి. 1894 లో భారతీయుల ఓటు హక్కులను కాలరాచే ఒక బిల్లును ఆయన తీవ్రంగా వ్యతిరేకించాడు. బిల్లు ఆగలేదు గానీ, ఆయన బాగా జనాదరణ సంపాదించారు. 'ఇండియన్ ఒపినియన్' అనే పత్రికను ఆయన ప్రచురించారు. నిజాయితీ, అహింస, సౌభ్రాతృత్వము అనే సుగుణాలతో కూడిన జీవితం గడపడంలో ఇది ఒక పరిపూర్ణ భాగము. అప్పటి ప్రధాన నేతలలో ఒకరైన గోపాల కృష్ణ గోఖలే గాంధీకి భారత రాజకీయాలు, సమస్యలను పరిచయం చేశాడు. స్వాతంత్రోద్యమంలో ఉక్కుమనిషిగా పేరొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గాంధీకి కుడి భుజంగా నిలిచాడు. ఇలా ఉద్యమ నాయకుడిగా అవతరించిన గాంధీ దేశ స్వాతంత్ర్య పోరాటంలో అనేక ఉద్యమాలు చేపట్టి, జైలు జీవితం గడిపాడు. జైలులో ఉన్న సమయంలోనే ఆయన కార్యదర్శి మాదవ దేశాయ్, ఆయన సహదర్మచారిణి కస్తూరిబాయి మరణించింది. ఈ క్రమంలో గాంధీ ఆరోగ్యం బాగా క్షీణించింది.

"1948 జనవరి 30వ తేదీ సాయంత్రం 5.17 గంటలకు మహాత్మాగాంధీ ఢిల్లీలోని బిర్లాహౌస్‌లో ప్రార్థనా సమావేశాన్ని ముగించి బయటకు వస్తునప్పుడు నాథూరాం గాడ్సే ఆయనకు ఎదురుగా వచ్చారు. అప్పుడు గాంధీ పక్కనే ఉన్న సహచరి ఆచాభటోపాధ్యాయ గాడ్సేను పక్కకు నెట్టివేస్తూ ఆలస్యమైంది, పక్కకు జరగండి అంటూ తోస్తూనే ఉంది. కానీ గాడ్సే పాయింట్ 380 ఏసీపీ, 606824 సీరియల్ నెంబర్ కలిగిన బెరెట్టా ఎం.1934 అనే మోడల్ సెమి – ఆటోమేటిక్ పిస్టల్‌తో గాంధీఛాతిలోకి మూడుసార్లు కాల్చారు. దీంతో బాపూజీ అక్కడికక్కడే కుప్పకూలారు. గాడ్సే కాల్చిన ఒక బుల్లేట్ గాంధీ ఛాతిలోకి దూసుకొని పోగా మిగిలిన రెండు బుల్లెట్లు పొట్ట నుంచి దూసుకెళ్ళాయి. ఢిల్లీ లోని రాజఘాట్‌లో అతని సమాధి ఉంది. గాంధీ ఒక వ్యక్తి కాదు శక్తి.

కాగా లాల్‌బహుదూర్ శాస్త్రి 1966లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో సైనికులకు స్ఫూర్తినిచ్చే జైజవాన్..జైకిసాన్ అం నినాదాన్ని ఇచ్చారు. రష్యా నేతృత్యంలో రెండు దేశాలు యుద్ధ విరమణను, శాంతి ఒప్పందాన్ని చేసుకునేందు మాస్కోలో సమావేశమయ్యారు. ఒప్పందం అనంతరం ఆయన అనుమానా స్పద రీతిలో మృతి చెందడం భారతీయులను కలచి వేస్తోంది.

# రాష్ట్రంలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు

**(మొదటిపేజీ తరువాయి)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి అన్ని విధాల అనువైన పరిస్థితులు, అపారమైన వనరులు ఉన్నాయని ప్రభుత్వం కూడా అన్ని విధాల సహకారం అందిస్తుందని ఫ్రాన్స్ ప్రతినిధి బృందానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రజేంద్రనాథ్ రెడ్డి వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఫ్రాన్స్ భాగస్వామ్యంతో స్థిరమైన అభివృద్ధిని సాధించడానికి వారు పెట్టుబడులు పెట్టడానికి అవకాశం గల రంగాలపై గైసిడోస్ నాయకత్వంలో వచ్చిన ఫ్రాన్స్ ప్రతినిధి బృందంతో రాష్ట్ర ప్రతినిధి బృందం బుధవారం విజయవాడలో సమావేశాన్ని నిర్వహించారు. ముఖాముఖీగా వారితో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకొని మంత్రి రాజేంద్రనాధ్ రెడ్డి, రాష్ట్ర అధికార బృందం వారి సందేహాలను నివృత్తిచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాధ్‌రెడ్డి వారికి గల అవకాశాలు అనువైన పరిస్థితులను గురించి వివరిస్తూ ప్రస్తుతం రాష్ట్రంలో స్థిరమైన ప్రభుత్వం ఏర్పడిందని స్థిరమైన విధానాలను కొనసాగిస్తామని తెలిపారు. **రాష్ట్రంలో 974 కి.మీ. పొడవైన సముద్ర తీర ప్రాంతం ఉందని 4 ఓడ రేవులు, 6 విమానాశ్రయాలు ఉన్నాయన్నారు. ఈ రేవులన్నీ కూడా జాతీయ రహదారులు, రైలు మార్గాలతో అనుసంధానించబడి వ్యాపారానికి ఎగుమతులకు అన్ని విధాలా అనుకూలంగా ఉన్నాయని తెలిపారు.** తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నవరత్నాలు పథకాన్ని అమలు చేస్తున్నదని, విద్య యువతలో నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి 15.7 శాతం, ఆరోగ్యానికి 5.5 శాతం కేటాయింపులు పెంచామన్నారు. 2030 నాటికి పెట్టుబడులలో 10 శాతం వృద్ధి సాధించడం తమ లక్ష్యమన్నారు. ఆ లక్ష్యసాధన కోసం రాష్ట్రంలో పారదర్శకమైన అవినీతికి తావులేని రిజల్ట్ ఓరియంటెడ్ పాలన సాగిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, పాడిపరిశ్రమ, విద్యుత్, ఆక్వా, మైనింగ్, టూరిజం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆటోమొబైల్ తదితర రంగాలు పెట్టుబడులకు ఎంతో అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. పెట్టుబడిదారులకు అనువైన పరిస్థితులు ఏర్పాటుచేసేందుకు విద్యుత్, నీరు, అవసరమైన భూమి తక్కువ ధరలో లభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో 54 మిలియన్ల జనాభా ఉందని వారిలో 60 శాతం మంది వర్కింగ్ ఏజ్ గ్రూపులో ఉన్నారని తెలిపారు. విద్యావంతులలో అత్యధికులు ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు ఉన్నారని, నైపుణ్యంగల మానవ వనరులు రాష్ట్రంలో అత్యధికంగా ఉన్నాయని తెలిపారు. ప్రపంచంలోని అనేక దేశాలలో రాష్ట్రానికి చెందినవారు అనేక రంగాలలో ప్రముఖ స్థానాలలో ముఖ్యంగా ఐ.టి. రంగంలో పనిచేస్తున్నారని, ఎక్కడైనా ఎవరితోనైనా కలిసిమెలిసి కమిట్‌మెంట్‌తో పనిచేసే మనస్తత్వం తెలుగువారికుంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం 135 బిలియన్ యు.ఎస్. డాలర్లుగా ఉన్న ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి 850 బిలియన్ డాలర్లకు పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రాష్ట్రంలో పరివర్తన పాలన పారదర్శకమైన పాలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తమతో కలిసి భాగస్వాములైతే ఉభయులకు లాభదాయకంగా ఉంటుందని అన్నారు. **రాబోయే రోజుల్లో సబర్బన్ ప్రాంతాలను అర్బనైజేషన్ చేయడానికి కృషిచేస్తున్నామని ఆరంగంలో పెట్టుబడులకు అవకాశం ఉంటుందని తెలిపారు.** వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడుతూ తమది రైతు అనుకూల ప్రభుత్వమని వ్యవసాయ రంగంలో ఆధునిక టెక్నాలజీని ప్రవేశపెట్టడం ద్వారా వ్యవసాయ రంగం అభివృద్ధికి సహకరించాలని కోరారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం తమ ప్రభుత్వధ్యేయమని కనుక ఆరంగంలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలున్నాయని తాము ఈ రంగంలో ఫ్రాన్స్ భాగస్వామ్యానికి ఆసక్తితో ఉన్నామని మంత్రి అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్.వి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ యువ ఔత్సాహిక పెట్టుబడిదారులకు రాష్ట్రంలో అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిబద్ధతతో సమర్ధవంతంగా పనిచేసే యువ ముఖ్యమంత్రి ఉన్నారని రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టుబడులు పెట్టడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఫ్రాన్స్, ఆంధ్రప్రదేశ్ కలిసి ముందుకెళ్తే రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు.

ముఖ్యమంత్రి అదనపు ముఖ్య కార్యదర్శి పి.వి.రమేష్ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఫ్రాన్స్ ప్రతినిధి బృందానికి వివరించారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని ఆయన కోరారు. **సిఐఐ వైస్ ఛైర్మన్ దాసరి రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రం నుండి 322 మంది తమ సంస్థలో సభ్యులుగా ఉన్నారన్నారు.** ఆంధ్రప్రదేశ్‌లో మానవ వనరులు ఎక్కువగా ఉన్నాయని, ఉత్పత్తి తక్కువగా ఉందని అతి తక్కువ ఖర్చుతో తక్కువ కాలంలో ఉన్న మానవ వనరులను సుశిక్షితులనుచేసుకోవచ్చని అన్నారు. ఫ్రాన్స్ ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ఎడ్యుకేషన్, టెక్నాలజీ, నైపుణ్యం, ఓడరేవులు, విమానాశ్రయాలు తదితర అంశాలకు సంబంధించి అడిగిన ప్రశ్నలకు మంత్రులు, అధికారులు వివరణ ఇచ్చారు.

సమావేశంలో ఇంధన శాఖ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి వివిధ శాఖలకు చెందిన పలువురు సీనియర్ ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు అధికారులు పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధానికి సీఎం ఆదేశాలు

(మొదటిపేజీ తరువాయి)
ఎగుమతి అవుతున్నాయి. పరిశ్రమలు ఏమైనా వస్తున్నాయంటే రెడ్ కార్పెట్ వేస్తాం కాని, వాటినుంచి ఎలాంటి కాలుష్యం వస్తుందనే దానిపై మనం ఆలోచించం. **వాతావరణానికి, పర్యావరణానికి ఎలాంటి భంగం కలుగుతుందనే దానిపై దృష్టిపెట్టడం లేదు. ఎన్నివేల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని మాత్రమే ఆలోచిస్తాం. ప్రస్తుతం ఉన్న కాలుష్య నియంత్రణ బోర్డు, సంబంధిత వ్యవస్థల్లో ప్రక్షాళన జరగాలి'** అని అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

అదే విధంగా కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ పట్ల సమగ్ర అవగాహన, పరిజ్ఞానం, అంకిత భావం ఉన్నవారు ఈ వ్యవస్థల్లో ఉండాలని,ఈ అంశాలన్నింటినీ సమగ్రంగా ఆలోచించి, ఉత్తమ విధానాలను అనుసరించాలని సీఎం జగన్ పేర్కొన్నారు. పరిశ్రమల కాలుష్యాన్ని తొలగించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని, ఈ మేరకు ప్రభుత్వం గ్రీన్ ట్యాక్స్ వేస్తుందని స్పష్టం చేశారు. పర్యావరణాన్ని, ప్రకృతిని సంరక్షించుకోకపోతే మన తర్వాత తరాలు బతకడం కష్టమవుతుందని, ఈ ఆలోచనలు చేయకపోతే చాలా ఇబ్బందులు ఎదుర్కొవల్సి వస్తుందని ఆగ్రహించారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణలో దేశానికి తాము మార్గదర్శకంగా నిలవాలని, వివిధ దేశాల్లో అత్యుత్తమ విధానాలను అనుసరిస్తున్నపద్ధతులను అధ్యయనం చేయాలని అధికారులకు ఆదేశించారు. నెలరోజుల్లోగా పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణపై అత్యుత్తమ విధానాలను సూచిస్తూ ప్రతిపాదనలు తయారు చేయాలని, దీనికిబిల్లులు రూపొందించండని సీఎం జగన్ సూచించారు.

అంతేగాక విశాఖపట్నం కాలుష్యంతో అల్లాడుతోందని, కాలుష్యనియంత్రణ చేయకపోతే తీవ్ర ఇబ్బందులు తప్పవని అధికారులను సీఎం జగన్ హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణకు, విశాఖ నగరంలో కాలుష్య నియంత్రణకు పెద్దపీట వేయాలని ఆదేశించారు. వేస్ట్ మేనేజ్‌మెంట్, మురుగునీటి పారిశుధ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. మురుగునీటిని శుద్ధిచేసిన తర్వాతే విడిచిపెట్టాలని, సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్‌పై ఫ్రెంచి ప్రతినిధి బృందంతో తాను చర్చించినట్లు సీఎం తెలిపారు. పంట కాల్వలను కాపాడుకోవాలని, అవి కాలుష్యం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉభయగోదావరి జిల్లాల్లో పూర్తిస్థాయిలో కాల్వలను పరిరక్షించాలన్నారు. మిషన్ గోదావరి తరహాలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం చేపట్టాలని, దీనిపై సరైన ప్రతిపాదనలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆక్వా పరిశ్రమలనుంచి వచ్చే వ్యర్థాలను శుద్ధి చేయాలని, ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో వేస్ట్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఇ వేస్ట్‌కోసం కాల్ సెంటర్‌ను ఏర్పాట చేయాలని, దీనిపై కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. గ్రామ వాలంటీర్లందరికీ మొక్కలు పంపిణీ చేయాలని, చెట్లను పెంచడంలో అధికారులు వారి సహకారం తీసుకోవాలని సీఎం జగన్ సూచించారు. ప్రతి ఇంటికీ నాలుగు మొక్కలు ఇవ్వాలని, కాల్వ గట్లమీద మొక్కలను వీలైనంత పెంచాలని వివరించారు. అనంతపురం, కడప ప్రాంతాల్లో అడవులను పెంచడానికి దృష్టిపెట్టాలని, ఆ ప్రాంత ప్రస్తుత నైసర్గిక స్వరూపాన్ని మార్చాలని ఆదేశించారు. అటవీశాఖ వద్ద ఉన్న ఎర్రచందనాన్ని ఏక మొత్తంగా అమ్మే పద్దతులు కాకుండా విడతల వారీగా అమ్మితే ప్రభుత్వానికి మేలు జరుగుతుందని అన్నారు. ఈ విషయంలో అంతర్జాతీయ సంస్థల సహకారం తీసుకుంటే మంచిదని, చైనా, జపాన్ సంస్థలతో చర్చలు జరపాలని అధికారులకు సీఎం జగన్ సూచించారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్, పర్యావరణశాఖ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, అటవీ, పర్యావరణ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మంగళగిరి, తాడేపల్లికి మహర్దశ

**– రెండు మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేస్తున్న అధికారులు**

**రాజధాని వార్తలు, తాడేపల్లి (గుంటూరు) :** నియోజకవర్గంలోని మంగళగిరి, తాడేపల్లి మున్సిపాలిటీలకు మహర్దశ పట్టనుంది. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) ఈ రెండు మున్సిపాలిటీలను కలిపి అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ మంగళగిరి, తాడేపల్లి మున్సిపాలిటీలను వేర్వేరుగా చూడొద్దని రెండింటినీ కలిపి చుట్టుపక్కల గ్రామాలతో భవిష్యత్ తరాలకు మంచి సౌకర్యాలతో ఉండే విధంగా పట్టణాన్ని అభివృద్ధి చేసేలా అధికారులు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ రెండు మున్సిపాలిటీలను కలిపి మహానగరంగా ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని, ఇప్పటినుంచే అభివృద్ధి చేసే పనులు కొన్ని రెండింటికీ కలిపి నిర్వహిస్తే ప్రభుత్వానికి ఎంతో భారం తగ్గుతుందన్నారు. ముఖ్యంగా తాగునీరు రెండు మున్సిపాలిటీలకు అవసరమని దానికి సంబంధించి కృష్ణానదినుంచి రా వాటర్ తీసుకుని ఫిల్టర్ చేయించి గ్రావిటీ ద్వారా రెండు మున్సిపాలిటీలకు అందించడం, డంపింగ్ యార్డును ఒకేచోట ఏర్పాటుచేయడం లాంటి పనులను గుర్తించి ఉమ్మడిగా చేస్తే ప్రభుత్వానికి చాలా ఖర్చు తగ్గుతుంది. విజయవాడ తరువాత రైల్వేలైన్‌లు అభివృద్ధి చెందేది తాడేపల్లి, మంగళగిరి మున్సిపాలిటీలోనేనని దానికి సంబంధించి కూడా రైల్వే వారితో చర్చించి ఎక్కడెక్కడ బ్రిడ్జిలు కావాలి, ఎంత ఖర్చుపెట్టాలి అనే ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. బకింగ్‌హామ్ కెనాల్‌పై కొత్త బ్రిడ్జి నిర్మాణం, కొత్త రోడ్ల నిర్మాణం వాటి వలన కలిగే లాభనష్టాలు అన్నీ ముందుగా ప్రణాళిక సిద్ధం చేయాలని ఎవరి నివాసం తొలగించినా ముందస్తుగా వారికి నివాసాలు కేటాయించి మాత్రమే అభివృద్ధి పనులు చేసే విధంగా చూడాలని అధికారులను ఆయన కోరారు. తాడేపల్లి, మంగళగిరి మున్సిపాలిటీలో రెయిన్ ఫాల్స్‌తో నిండే చెరువులున్నాయని, వాటిని రెయిన్‌ఫాల్స్‌తో నింపి భూగర్భ జలా లను



పెంచే విధంగా కృషి చేయాలని సూచించారు. సమీక్ష సమావేశంలో తాడేపల్లి మున్సిపల్ కమీషనర్ రవిచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటులో పార్టీ కార్యాలయాల కేటాయింపు

**న్యూఢిల్లీ :** పార్లమెంటులోని వివిధ రాజకీయ పార్టీలకు పార్లమెంటరీ పార్టీ కార్యాలయాలను కేటాయించారు. మొత్తం పదిహేను పార్టీలకు



పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో గదులు కేటాయించారు. పార్లమెంటులోని గ్రౌండ్ ఫ్లోర్‌లోని అయిదవ నెంబర్ గదిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కేటాయించారు. గతంలో ఆ గదిలో తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ కార్యాలయం కొనసాగింది. ఎంపీల సంఖ్య ఆధారంగా చేసుకొని పార్లమెంటులో ఈ పార్టీ కార్యాలయాలు కేటాయించారు. పార్టీకి ఐదుగురు ఎంపీల కంటే ఎక్కువ ఉంటేనే పార్టీ కార్యాలయాలు కేటాయిస్తున్న లోక్‌సభ కార్యాలయం.

## ‘ఉగాది నాటికి అర్హులందరికీ ఇళ్లు’

**రాజధాని వార్తలు, అనంతపురం :** అర్హులైన పేదలందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని డిప్యూటీ సీఎం పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు.



ఉగాదికి ఆంధ్రప్రదేశ్‌లో 25 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రకటించారు. ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములన్నీ వెంటనే స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అస్తవ్యస్తంగా ఉన్న భూ రికార్డులను సమూల ప్రక్షాళన చేయాలని తెలిపారు. అదేవిధంగా పెండింగ్ కేసులన్నీ వెంటనే పరిష్కరించాలని, భూ ఆక్రమణదారులపై కఠినంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.

## 5న దుర్గమ్మకు సీఎం పట్టువస్త్రాల సమర్పణ

**ఆహ్వాన పత్రికను సీఎంకు అందజేసిన మంత్రి వెలంపల్లి**

**రాజధాని వార్తలు, అమరావతి :** వచ్చే నెల 5న



విజయవాడ ఇంద్రకీలాద్రిలోని కనకదుర్గ అమ్మవారికి ముఖ్యమంత్రి హోదాలో జగన్‌మోహన్‌రెడ్డి తొలిసారి అధికారికంగా పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. దసరా పండుగ నేపథ్యంలో ఈనెల 29 నుంచి అక్టోబర్ 8వ తేదీ వరకు దుర్గ గుడిలో ప్రత్యేక ఉత్సవాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మూలా నక్షత్రం రోజున 5వ తేదీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని దేవదాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మన్మోహన్‌సింగ్ బుధవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని దేవదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ బుధవారం గుంటూరు జిల్లా తాడేపల్లిలోని సీఎం నివాసంలో కలిశారు. కనకదుర్గమ్మ అమ్మవారి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను మంత్రి వెలంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఆలయ ఈవో సురేష్‌బాబు సీఎంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**రాజధాని వార్తలు, ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం మండలం తుమ్మలపాలెం గ్రామానికి చెందిన బోమ్మ వెంకట కృష్ణారావు



అనారోగ్యంతో బాధపడుతున్నారు. చికిత్స నిమిత్తం మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాదు స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ 70 వేల ఆర్థిక సహాయం మంజూరు చేయించడం జరిగింది. సహాయనిధి చెక్కును గొల్లపూడి పార్టీ కార్యాలయంలో కుటుంబ సభ్యులకు అందజేశారు.

రాజధాని వార్తలు దినపత్రికకు గుంటూరు, కృష్ణా జిల్లాల్లో మండల రిపోర్టల్లు కావలేను, సంప్రదించండి ఫోన్ : 9440662699, 7680994755

# దుర్గమ్మ నమోస్తుతే

**శరన్నవరాత్రులు- పేరులోనే ఒక భక్తి భావం తొణికిసలాడుతుంది. దసరా పండుగ కూడా ఇదే**

సమయంలో వస్తుంది కాబట్టి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంటాం. ఆదిపరాశక్తి దుర్గాదేవిని భక్తిశ్రద్ధలతో పూజించే మాసం ఇదే. ఈ మాసంలో అమ్మవారిని పూజిస్తే జన్మజన్మల పాపాలు, బాధలు దూరం అవుతాయని హిందువుల ప్రగాఢ నమ్మకం. దసరా ఉత్సవాలు 9 రోజుల పాటు జరుగుతాయి. కాబట్టి వీటికి నవరాత్రులనే పేరు వచ్చింది. రాత్రి అంటే తిథి అనే అర్థం ఉంది. దీని ప్రకారం అశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి నవమి వరకు జరిగే ఉత్సవాలను నవరాత్రి ఉత్సవాలు అంటారు. తొమ్మిది రోజుల పాటు నియమాల ప్రకారం అర్చనలు చేయలేని వారు చివరి మూడు రోజులు అష్టమి, నవమి, దశమి రోజుల్లో అయినా దుర్గాదేవిని ప్రార్థిస్తే, అమ్మవారి అనుగ్రహం కలుగుతుందని శాస్త్రం చెబుతోంది. శరన్నవరాత్రుల సమయంలో ఒక్కోఅమ్మ వారిని ఆరాధించడం వలన ఒక్కో విశేష ఫలితం లభిస్తుంది. కాబట్టి నవరాత్రుల్లో అమ్మవారు దర్శనమిచ్చే రూపాలేంటో తెలుసుకుందాం..





**శ్రీ బాలాత్రిపుర సందరీ**

శ్రీ బాలాత్రిపుర సందరీ దేవి ప్రథమ స్థానంలో ఉంటుంది. ఆమెకు ఎన్నో మహిమాన్వితమైన శక్తులున్నాయి. శరన్నవరాత్రుల్లో తొలిరోజు దర్శించి, ఆమె అనుగ్రహాన్ని పొందితే, సంవత్సరం పొడవునా అమ్మవారికి చేసే పూజలన్నీ సత్వర ఫలితాలనిస్తాయి.

**శ్రీ గాయత్రి దేవి**

పంచ ముఖాలతో దర్శనమిస్తుంది. సంధ్యా వందనం అధి దేవత. ప్రతిరోజూ త్రిసంధ్యా సమయాల్లో గాయత్రి మంత్రాన్ని పఠిస్తే వాక్శుద్ధి కలుగుతుంది.

**లలిత త్రిపుర సుందరీ దేవి**

రెండో శక్తి శ్రీ లలితా దేవి అలంకారం. త్రిమూర్తుల కన్నా ముందు నుంచి ఉన్నది కాబట్టి త్రిపుర సుందరి అని పిలువబడుతుంది. ఆదిశంకరాచార్యులు శ్రీ చక్ర యంత్రాన్ని ప్రతిష్టించక పూర్వం ఈ దేవి ఉగ్ర రూపిణిగా ‘చండీదేవి‘గా పిలవబడేది. ఆదిశంకరాచార్యులు శరీర చక్రయంత్రాన్ని ప్రతిష్టించాక పరమశాత రూపిణిగా లలితా దేవిగా పిలవబడుతున్నది.

**శ్రీ సరస్వతీ దేవి**

చదువుల తల్లి సరస్వతీ దేవి అలంకారం త్రి శక్తులలో మహాశక్తి. మహాసరస్వతి దేవి శుంభని శుంభులనే రాక్షసులను వధించింది.

**శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవి.**

జీవకోటి నశించకుండా వారణాసి క్షేత్రాన్ని నిజ క్షేత్రంగా, క్షేత్ర అధినాయకుడు విశ్వేశ్వరుడి ప్రియపత్నిగా శ్రీ అన్నపూర్ణా దేవి విరాజిల్లుతుంది.

**శ్రీ మహాలక్ష్మీ దేవి.**

మంగళ ప్రద దేవత శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకారం అష్టరూపాలతో అష్ట సిద్ధులు ప్రసాదించే దేవత. రెండు చేతులలో కమలాలని ధరించి, వరదాభయ హస్తాల్ని ప్రదర్శిస్తూ, పద్మాసనిగా దర్శనమిస్తుంది.

**శ్రీ దుర్గా దేవి**

దుర్గతులను నాశనం చేసే దేవత దుర్గా దేవి. ‘దుర్గముడు‘ అనే రాక్షసుణ్ని అష్టమి రోజున సంహరించింది కాబట్టి ఈ రోజును దుర్గాష్టమి అని, దుర్గమున్ని సంహరించిన అవతారం కనుక దేవిని ‘దుర్గా‘ అని పిలుస్తారు.

**శ్రీ మహిషాసురమర్దినీ**

మహిషాసురున్ని చంపడానికి దేవతలంతా తమ తమ శక్తులను ప్రదానం చేయగా ఏర్పడిన రూపం ఇది. సింహాన్ని వాహనంగా ఈ దేవికి హిమవంతుడు బహుకరించాడు. సింహ వాహనంతో రాక్షస సంహారం చేసిన అనంతరం ఇంద్ర కీలాద్రిపై వెలిసింది.

**శ్రీ రాజరాజేశ్వరి దేవి**

అపజయం అంటే ఎరుగని శక్తి కాబట్టి ఈ మాతను ‘అపరాజిత‘ అని కూడా అంటారు. ఎల్లప్పుడూ విజయాలను పొందుతుంది. కాబట్టి ‘విజయ‘ అని కూడా అంటారు. శ్రీరాజరాజేశ్వరి దేవి ఎప్పుడూ శ్రీ మహా పరమేశ్వరుడి అంకముపై ఆశీనురాలై ఉంటుంది.

**– అమూల్య కప్పగంతు, విజయవాడ**

## చంద్రబాబు ఆడిస్తున్నారు

**రాజధాని వార్తలు, అమరావతి :** టీడీపీ



**అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు.. లింగమనేని రమేష్‌ను ఆడిస్తున్నారని, బాబు ఆడించినట్టు లింగమనేని ఆడుతున్నారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామక్రిష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.** చంద్రబాబు, లింగమనేని కలిసే కుట్ర పన్నుతున్నారని అన్నారు. లింగమనేని గెస్ట్‌హౌస్‌కు సంబంధించిన విషయమై ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి లింగమనేని రమేష్ లేఖ రాసిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రికి లింగమనేని లేఖ రాయటంపై ఎమ్మెల్యే ఆర్కే మంగళవారం స్పందించారు. ఈ విషయంపై బుధవారం మరోసారి ఆయన మీడియాతో మాట్లాడుతూ.. “లింగమనేని ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండానే బాబుకు ఇల్లు ఇచ్చారా? లింగమనేనికి అధికారులు నోటీసులు ఇవ్వలేదా? నోటీసులకు లింగమనేని రమేష్ ఎందుకు స్పందించలేదు. మీ దగ్గర అనుమతులుంటే పేపర్లు చూపండి. ఇంటి ప్లాన్ ఏది, బిల్డింగ్ ఫీజు ఎంత కట్టారు? బిల్డింగ్ నిర్మాణానికి పైసా ఫీజు కట్టలేదు, అనుమతులు రాలేదు. సర్వేనెంబర్ 271,272 ప్రభుత్వ డొంక భూమి అని రికార్డులో ఉంది. ఆ ప్రాంతంలో అనుమతిచ్చే అధికారం ఉండవల్లి పంచాయితీకి లేదు. ఉడా నుంచి కేవలం స్విమ్మింగ్ పూల్ కోసమే అనుమతి తీసుకున్నారు. ప్రహరీ గోడకూడా కట్టరాదని నిబంధన ఉంటే లింగమనేని ఏకంగా ఇళ్లే కట్టేశారు. కరకట్ట మీద అక్రమ నిర్మాణాలు కట్టడం అవాస్తవమా? తనవెనుక చంద్రబాబు ఉన్నారని లింగమనేని ధీమా. ఇంటి అద్దె పేరుతో చంద్రబాబు, లోకేష్ ప్రభుత్వ సొమ్ము రూ. 1.20 కోట్లు తిన్నారు. మంగళగిరి ఖాజాగ్రామంలో 4,5ఎకరాలు కాజేశారా”ని ఆరోపించారు.

## అక్టోబరు 10 నుంచి ‘కంటి వెలుగు’..

**రూ. 560 కోట్లతో కంటి పరీక్షలు**

**ఉప ముఖ్యమంత్రి ఆళ్ళ నాని**

**నిడదవోలు ఆసుపత్రి స్థాయి పెంపుపై హామీ**

**రాజధాని వార్తలు, ఏలూరు :** రాష్ట్రవ్యాప్తంగా అక్టోబరు 10వ తేదీ నుంచి ‘కంటి వెలుగు’ పథకం కింద రూ.560 కోట్లతో కంటి పరీక్షలు నిర్వహిస్తామని ఉప ముఖ్యమంత్రి ఆళ్ళ నాని తెలిపారు. మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో నేత్రవైద్య నిపుణులు పలువురు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 28న కాకినాడలో జరిగే నేత్ర వైద్యనిపుణుల సదస్సుకు రావాలని ఆహ్వాన పత్రిక అందించారు. దీనిపై మంత్రి నాని స్పందిస్తూ రాష్ట్రంలో 5 కోట్ల 30 లక్షల మంది ప్రజలకు కంటి పరీక్షలు, ఆధునిక వైద్యం అందించడానికి వైఎస్సార్ కంటి వెలుగు పథకాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ పథకం విజయవంతం కావడానికి నేత్రవైద్యులు రాష్ట్రవ్యాప్తంగా



ప్రభుత్వానికి సహకరించాలన్నారు. అక్టోబరు 10 నుంచి 16వ తేదీ వరకు కంటి పరీక్షలు జరుగుతాయని, తర్వాత ఆరు దశల్లో కంటిచూపు లోపం గుర్తించిన వారందరికీ ఆధునిక వైద్యపరీక్షలు, అవసరమైన శస్త్ర చికిత్సలు, మందులు, కళ్ళజోళ్ళు ఉచితంగా అందజేస్తామన్నారు. అక్టోబరు 10న 70 లక్షల మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో నేత్రవైద్యులు ఏఎస్ రామ్, నాదేళ్ళ విష్ణువర్దన్‌రావు, విజయభాస్కర్‌రెడ్డి, తదితరులు పథకానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు.

నిడదవోలులో 30 పడకల ఆసుపత్రిని 50 పడకల స్థాయికి పెంచేందుకు చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి ఆళ్ళ నాని హామీ ఇచ్చారు. నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాసునాయుడు ఆయనను కలిసి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం నాని స్పందిస్తూ క్షేత్రస్థాయి నుంచి ప్రభుత్వ ఆసుపత్రులను ప్రక్షాళన చేస్తున్నామని, ప్రస్తుతం ఉన్న 30 పడకల ఆసుపత్రికి అనుగుణమైన వైద్యులు, సిబ్బందిని నియమిస్తామన్నారు. నెలరోజుల్లో 104, 108 వాహనాల ద్వారా ప్రజలకు వైద్యసేవలు పెంచుతామన్నారు. ఖాళీగా ఉన్న డాక్టరు పోస్టును స్పెషలిస్టు డాక్టర్లను నియమిస్తామని హామీ ఇచ్చారు.

## రూ.782 కోట్లు ఆదా

**– రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో సీఎం వైఎస్ జగన్**

**– విద్యుత్ రంగాన్ని సంస్కరించడానికి అందరి సహకారం కావాలి**

**రాజధాని వార్తలు, అమరావతి : పోలవరం పనుల్లో రివర్స్ టెండరింగ్ ప్రక్రియ ద్వారా రూ.782 కోట్ల ప్రజల ధనాన్ని ఆదా చేశామని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.** దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి విప్లవాత్మక చర్యలు చేపట్టలేదని, ఏ రాష్ట్రంలో కూడా జ్యుడిషియల్ ప్రివ్యూ, రివర్స్ టెండరింగ్ విధానాలు లేవని తెలిపారు. బుధవారం సచివాలయంలో జరిగిన 208వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.

దిగజారిపోయిన వ్యవస్థలను గాడిన పెట్టేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. వ్యవస్థలను సరిదిద్దే ప్రయత్నాలు చేస్తున్నామని, ఇందులో భాగంగా విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తున్నామని స్పష్టం చేశారు. జ్యుడిషియల్ ప్రివ్యూ, రివర్స్ టెండరింగ్ చర్యలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని చెప్పారు. రూ.100 కోట్లు దాటిన ఏ టెండర్‌నైనా జడ్జి దృష్టికి తీసుకెళ్తున్నామని, పారదర్శక విధానాల్లో జ్యుడిషియల్ ప్రివ్యూ అత్యుత్తమం అన్నారు.

**రివర్స్ టెండరింగ్.. ఏపీనే ప్రథమం**

ఏ రాష్ట్రం కూడా రివర్స్ టెండరింగ్ అమలు చేయడంలేదని, తొలిసారిగా రాష్ట్రంలోనే అమల్లోకి తీసుకువచ్చామని సీఎం తెలిపారు.



విద్యుత్ కొనుగోలు ఒప్పందాల (పీపీఏల) విషయంలో అదే విధంగా విప్లవాత్మక విధానాలు చేపట్టామని సీఎం వివరించారు. అధికారంలోకి రాగానే విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తే డిస్కంలపై రూ.20 వేల కోట్ల బకాయిలు ఉన్నాయని తేలిందని, 13 నెలలుగా చెల్లింపులు లేవని అధికారులు తెలిపారని సీఎం అన్నారు.

ఇలాంటి పరిస్థితిలో పీపీఏలపై సమీక్ష చేయకపోతే డిస్కంలు బతికి బట్టకట్టలేవని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికే విద్యుత్ చార్జీలు చాలా ఎక్కువగా ఉన్నాయని, పారిశ్రామిక వేత్తలు వెనకడుగు వేసే పరిస్థితి నెలకొందని, పరిశ్రమలకిచ్చే కరెంటుకు చార్జీలను పెంచే అవకాశం కూడా లేదని వివరించారు. విద్యుత్ రంగంలో పరిస్థితులను సరిద్దిడానికి ప్రయత్నాలు చేస్తున్నామని, ఇందుకు మీ అందరి సహకారం కావాలని ముఖ్యమంత్రి కోరారు.

## డ్రైవింగ్ పై అవగాహన

**రాజధాని వార్తలు, అమరావతి :** భద్రతతో కూడిన డ్రైవింగ్ పై అవగాహన కోసం రాష్ట్ర రోడ్ రవాణా శాఖ, హోండా కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాన్ని గురువారం విజయవాడలోని ఆర్టిఓ కార్యాలయంలో రవాణా మరియు సమాచార శాఖ మంత్రి పేర్ని వెంకట రామయ్య ప్రారంభించారు.

తొలుత రవాణా మరియు సమాచార శాఖ మంత్రి పేర్ని వెంకట రామయ్య ఆర్టిఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సేఫ్టీ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. లెర్నింగ్ లైసెన్సు కలిగివున్న వారికి భద్రతతో కూడిన డ్రైవింగ్ విధానాన్ని తెలిపే అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఉదయం 10 నుంచి 12 వరకు, మ. 1 నుంచి 3 వరకు, మ.3.30 నుంచి సా.5.30 వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తారు.

ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ మంత్రి కొడాలి వెంకటేశ్వరరావు, శాసన సభ్యులు మల్లాది విష్ణు వర్ధన రావు, యార్లగడ్డ వెంకట్రావు, ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ పి ఎస్ రామాంజనేయులు, అసిస్టెంట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ పి.శ్రీనివాస్, డిప్యూటీ సెక్రటరీ సుధాకర్, జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఎస్ ఏ వి ప్రసాద్ రావు, డిటిసి ఎస్.వెంకటేశ్వరరావు, ఏ. మోహన్, హోండా కంపెనీ(2 వీలర్) వైస్ ప్రెసిడెంట్ ప్రభు నాగరాజ్, తదితరులు హాజరయ్యారు.

## ఏపీకి అయిదు నేషనల్ వాటర్ మిషన్ అవార్డులు

**న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అయిదు నేషనల్ వాటర్ మిషన్ అవార్డులు దక్కాయి. జల వనరుల నిర్వహణలో ఉత్తమ పనితీరుకు గాను ఈ అవార్డులు అందాయి. ఏపీ నీటి పారుదల శాఖ కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్ ఈ అవార్డులు అందుకోనున్నారు. వీటిలో ఆంధ్రప్రదేశ్ నీటి నిర్వహణ సమాచార వ్యవస్థ ప్రాజెక్టుకు మొదటి బహుమతి, నదీ పరివాహక ప్రాతాల్లో సమీకృత నీటి నిర్వాహణ వ్యవస్థ మొదటి బహుమతి లభించింది. అసెస్మెంట్ ఆఫ్ క్లైమేట్ చేంజ్ ఆన్ వాటర్ రిసోర్స్ అంశంలో రెండవ స్థానం, సూక్ష్మ నీటి పారుదలలో ఏపీ హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు వాటర్ మిషన్ అవార్డు లభించింది. అదే విధంగా అత్యుత్తమ నీటి నిర్వహణలో పరిశ్రమల శాఖకు నేషనల్ వాటర్ మిషన్ అవార్డు అందింది.

## ఎలక్ట్రిక్ వాహనాలకు రాజధానిగా ఏపీ!

**– ఈవీ వాహన తయారీ కేంద్రంగా రాష్ట్రం**

**– త్వరలో నూతన పాలసీ విడుదల చేస్తాం**

**రాజధాని వార్తలు, అమరావతి :** ఆటోమొబైల్ రాజధాని అయిన అమెరికాలోని డెట్రాయిట్ తరహాలో దేశంలో ఎలక్ట్రిక్ కార్ల (ఈవీ) రాజధానిగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తుండటమే కాకుండా ఈవీ తయారీ కేంద్రంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని నిర్ణయించారు. దీనికి అనుగుణంగా కొత్త ఈవీ పాలసీని రూపొందించే పనిలో పరిశ్రమల శాఖ ఉంది. ఇప్పటికే తమిళనాడు.. కంపెనీలకు భారీ రాయితీలను ప్రకటిస్తూ నూతన పాలసీని విడుదల చేయడంతో రాష్ట్రం మరింత ఆకర్షణీయ పాలసీని రూపొందించాలని నిర్ణయించింది.




కేవలం రాయితీలే కాకుండా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, మౌలిక వసతులు కల్పించే విధంగా ఈవీ పాలసీని తయారుచేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి తెలిపారు. ఈవీ వాహన కంపెనీలతో సంప్రదింపులు జరిపామని, పాలసీలో ప్రతిపాదించాల్సిన అంశాలపై పరిశోధన సంస్థల సలహాలు తీసుకుంటున్నామని చెప్పారు. త్వరలోనే పాలసీని విడుదల చేస్తామన్నారు. సీఎం వైఎస్ జగన్ ఆర్టీసీలో పూర్తిస్థాయిలో ఎలక్ట్రిక్ వాహనాలు ప్రవేశపెట్టాలని నిర్ణయించారని, దీంతో ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థలు రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయన్నారు.

**ప్రత్యేక పవర్‌గ్రిడ్‌లు, చార్జింగ్ పాయింట్లు**

ఈవీ వాహనాలకు నిరంతర విద్యుత్ అవసరమని దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక పవర్‌గ్రిడ్‌లతోపాటు చార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేయాల్సి ఉంటుందని మంత్రి గౌతమ్‌రెడ్డి వివరించారు. అదేవిధంగా పవన, సౌర విద్యుత్ వంటివి అధికంగా ఉత్పత్తి అయితే ఆ విద్యుత్‌ను నిల్వ ఉంచడానికి స్టోరేజ్ బ్యాటరీలను కూడా ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. దీనికోసం విశాఖ-విజయవాడల్లో పవర్‌గ్రిడ్, చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసే విధంగా పైలట్ ప్రాజెక్టు కింద పనులు మొదలుపెట్టనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగస్వామి కావడానికి జపాన్‌కు చెందిన ఒక బ్యాంక్ ఆసక్తిని చూపిస్తోందని, త్వరలోనే వివరాలను వెల్లడిస్తామన్నారు. కంపెనీల్లో స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు కల్పించాలని సీఎం వైఎస్ జగన్ తీసుకున్న నిర్ణయంపై ప్రతిపక్ష పార్టీతోపాటు, దాని అనుకూల పత్రికలు చేసినదంతా తప్పుడు ప్రచారమని కంపెనీలు అర్థం చేసుకున్నాయన్నారు. ఉద్యోగాల్లో 75 శాతం రిజర్వేషన్ల వల్ల సంస్థలకు ఏ విధంగా లబ్ధి చేకూరుతుందో సీఎం ఇన్వెస్టర్ల ఔట్‌రీచ్ కార్యక్రమంలో వివరించి చెప్పడం సత్ఫలితాలను ఇస్తోందన్నారు. ఇటీవల విశాఖలో జరిగిన రెండో ఔట్‌రీచ్ కార్యక్రమం విజయవంతం కావడమే దీనికి నిదర్శనమన్నారు.

## బాక్సైట్ మైనింగ్ లీజు రద్దు




**రాజధాని వార్తలు, అమరావతి :** విశాఖ ఏజెన్సీలో చంద్రబాబు ప్రభుత్వం 30 ఏళ్ల పాటు లీజుకిచ్చిన బాక్సైట్ తవ్వకాల అనుమతిని రద్దు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బాక్సైట్ మైనింగ్ లీజు రద్దుకు సంబంధించిన ఫైల్‌పై గత గురువారం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతకం చేయగా, తాజాగా అనుమతులను రద్దు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బాక్సైట్ తవ్వకాలు జరపబోమని.. గతంలో **టీడీపీ సర్కార్ ఇచ్చిన మైనింగ్ లీజును రద్దు చేస్తామని విపక్ష నేత హోదాలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఇప్పుడు బాక్సైట్ లీజును రద్దు చేశారు**. అనంతగిరి రిజర్వ్ ఫారెస్ట్, జెర్రెల బ్లాక్ 1,2,3, గాలికొండ, చిత్తమగొండి, రక్తికొండ, చింతపల్లి రిజర్వ్ ఫారెస్ట్ గ్రామాల్లో బాక్సైట్ అనుమతులను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రద్దు చేసింది. గతంలో బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా గిరిజనుల పోరాటానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మద్దతు ఇచ్చారు. రెండేళ్ల కిందటే బాక్సైట్ తవ్వకాలను రద్దు చేస్తామని వైఎస్ జగన్ ప్రకటించారు. గిరిజనులకు ఇచ్చిన హామీ మేరకు 2,226 హెక్టార్లలో బాక్సైట్ తవ్వకాలకు సీఎం జగన్ మాట నిలబెట్టుకున్నారు.

**ఐదు జీవోలు జారీ..**

బాక్సైట్ తవ్వకాల అనుమతులు రద్దుకు సంబంధించి మొత్తం 5 జీవోలను ఏపీ ప్రభుత్వం జారీ చేసింది.

- జీవో నెంబర్ 80- విశాఖ జిల్లా అనంతగిరి మండలంలోని రక్తకొండ గ్రామ పరిధిలో 113.192 హెక్టార్ల బాక్సైట్ మైనింగ్ లీజు రద్దు
- జీవో నెంబర్ 81- చింతపల్లి, అరకులో 152 ఎకరాల బాక్సైట్ మైనింగ్ లీజు రద్దు
- జీవో నెంబర్ 82- అనంతగరి మండలం గాలికొండలో 93.886 హెక్టార్ల మైనింగ్‌లీజు రద్దు.
- జీవో నెంబర్ 83 - జెర్రెల బ్లాక్1 లో 85 హెక్టార్ల బాక్సైట్ మైనింగ్‌లీజు రద్దు
- జీవో నెంబర్ 84- జెర్రెల బ్లాక్-2,3లో 617 హెక్టార్లకు సంబంధించి చింతపల్లిలో మైనింగ్‌లీజు రద్దు
- జీవో నెంబర్ 85- చింతపల్లి రిజర్వు ఫారెస్ట్‌లో జెర్రెల బ్లాక్-3 లో మరో 460 హెక్టార్లలో మైనింగ్‌లీజు రద్దు





డాక్టర్. ముఖేష్ త్రిపాఠీ
ఎయిమ్స్ డైరెక్టర్, మంగళగిరి

# ప్రజాసేవలో ఎయిమ్స్ మంగళగిరి

**అందరికీ అందుబాటు ధరల్లో వైద్యాన్ని విస్తృతం చేసి మరింత ఆధునిక సదుపాయాలను కల్పించేందుకు అహరహరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. ఆ దిశగా ఆంధ్రప్రదేశ్ లో ఎయిమ్స్ స్థాపనకు కేంద్ర ప్రభుత్వం జూలై 2014లో అరుణ్ జైట్లీ ప్రకటించారు. అక్టోబర్ 2015 న బడ్జెట్ కేటాయించారు. ఆ తరువాత 2017లో భవన సముదాయం నిర్మాణం చేపట్టారు. మంగళగిరిలో శంకుస్థాపన చేసినప్పటి నుండి నిర్మాణ ప్రాంగణాలను త్వరితగతంగా పూర్తి చేయాలని ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్. ముఖేష్ త్రిపాఠీ ముందడుగు వేస్తున్నారు. ఆయనతో రాజధాని వార్తలు ఎడిటర్ హుస్సేన్ ఖాన్ ముఖాముఖి సందర్భంగా...**

ప్రతిష్టాకరంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సస్ (ఎయిమ్స్) హాస్పటల్ మంగళగిరిలో


సేవలందిస్తున్న ఓ.పీ విభాగం




నిర్మాణమౌతోంది. ఇప్పటికే గత ఆరు నెలలుగా ఓ.పి బ్లాక్ ఆరంభమై సేవలు అందిస్తోంది. 183 ఎకరాల సువిశాలమైన కాలుష్య రహిత హరిత భూములు ఈ హాస్పటల్‌కు ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయి 50 సం॥ల క్రితం

- **దాదాపు రూ. 1650 కోట్లతో ఎయిమ్స్ నిర్మాణం (1364 కోట్లు భవన నిర్మాణం, మౌలిక సదుపాయాలకు, 285 కోట్లు వైద్య పరికరాల కొరకు)**

దివంగత సీఎం నీలం సంజీవ్‌రెడ్డి ఈ ప్రాంగణంలోనే టి.బి శానిటోరియం కు ప్రారంభోత్సవం జరిపారు. కొండల నడుమ, పచ్చదనం నడుమ ఆనాడే ఈ ప్రాంగణాలు ఆకట్టుకున్నాయి. 2017 లో నిర్మాణాలు

ప్రారంభమయినా, రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏపీకి ఎయిమ్స్‌ను కేటాయించారు. దాదాపు 1650 కోట్ల రూపాయిలతో నిర్మిస్తున్న ఈ హాస్పటల్‌కు అనుబంధంగా మెడికల్ కాలేజీ కూడా





ఏర్పాటైందని డైరెక్టర్ డా.ముఖేష్ త్రిపాఠీ తెలిపారు.

తాత్కాలికంగా విజయవాడ సిద్ధార్థ మెడికల్ కాలేజీలో యం.బి.బి.ఎస్ ఫస్ట్




ఇయర్ (2018-19) 50 మంది, సెకండియర్ (2019-20) 50 మంది స్టూడెంట్స్ చదువుతున్నారు. మంగళగిరిలోని ప్రాంగణ భవన నిర్మాణాలు పూర్తికాగానే విద్యార్థులను సిద్ధార్థ మెడికల్ కాలేజి నుండి ఇక్కడుకు మారుస్తారు. మొత్తం

- **ఈ ప్రాంతంలో ఒకప్పుడు టి.బి శానిటోరియం కొరకు నిర్మించిన భవనాలను త్వరగా తీసివేస్తే, ఆ స్థలం అందుబాటులోకి వస్తుంది. త్వరగా ఎయిమ్స్ భవన ప్రాంగణాలను పూర్తి చేయగలం.**
- **ఇసుక కొరత కారణంగా గత మూడు నెలలుగా భవన నిర్మాణ ప్రగతిలో కొంత జాప్యం ఏర్పడింది.**

**- డాక్టర్. ముఖేష్ త్రిపాఠీ**

75 మంది ఫాకల్టీ ఇక్కడ పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నారు. సుమారు 4000 మంది వైద్య సిబ్బంది ఇక్కడ పని చేసే అవకాశముంది. విద్యార్థుల సంఖ్య పెరిగే కొద్ది ఫాకల్టీని కూడా పెంచుతామని ఎయిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ హెచ్.ఓ.డి.

డాక్టర్. రాజేష్ కక్కర్ తెలిపారు. ఈ ఏడాది మార్చి నుండి ఇక్కడ ఓ.పి సేవలు ఆరంభమయ్యాయి. కన్సల్టేషన్ ఫీజు కేవలం 10 రూపాయిలు గా నిర్ణయించామని డాక్టర్. కక్కర్ తెలిపారు. ఇతర పరీక్షలు వగైరాలు

కూడా ఇతర హాస్పటల్స్ కన్నా బాగా తక్కువని ఆయనన్నారు.

ఈ హాస్పటల్స్‌కు రావాలంటే రవాణా సౌకర్యాలు సరిగ్గాలేవన్న ప్రశ్నకు ఆ బాధ్యత

రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని డాక్టర్. రాకేష్ అన్నారు. తమ ప్రధాన గేటు నుండి ఓ.పి వరకు పేషెంట్స్ సౌకర్యార్థం బాటరీ కార్లు

- **183 ఎకరాల విస్తీర్ణంలో ఎయిమ్స్**
- **4089 మంది వైద్య సిబ్బంది**
- **వైద్యులకు, విద్యార్థులకు, అధికారులకు క్యాంపస్‌లోనే వసతి గృహాలు**
- **అందమైన గ్రీనరీ,కొండల మధ్య**

వాడుకుంటున్నామని, మంగళగిరి వైపు నుంచి వచ్చే వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తే బాగుంటుందని డాక్టర్. రాకేష్ అన్నారు. ఈ మెడికల్ కాలేజీలో చేరేందుకు విద్యార్థులకు "నీట్" ద్వారా అవకాశం ఉంటుందని తెలిపారు. "మెరిట్" మాత్రమే ప్రధాన అర్హత అనీ, ఫాకల్టీని కూడా ఇదే పద్ధతిలో జాతీయస్థాయిలో ఎంపిక చేస్తామన్నారు. ఉద్యోగాలలో స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత లేదా అనే ప్రశ్నకు సెక్యూరిటీ గార్డ్స్, అటెండర్లు, నర్సింగ్‌లోని


నిర్మాణంలో ఉన్న ఎయిమ్స్ భవన సముదాయం

కొన్ని విభాగాలకు స్థానికులనే తీసుకుంటున్నామన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో తమ హాస్పటల్ మరింతగా పురోగతిమిస్తుందని తెలిపారు. ఇప్పటికే దాదాపు అన్ని విభాగాల్లో వైద్య సేవలు ఆరంభమయ్యాయినీ, వచ్చే ఏడాది సెప్టెంబర్ నాటికి పూర్తిస్థాయిలో ఎయిమ్స్ విస్తరించగలదని తెలిపారు. త్వరలోనే హైవే తో కూడా రోడ్ కనెక్షన్ దారి కొరకు ప్రభుత్వంతో చర్చిస్తున్నామన్నారు.

ఆయుష్ కోర్సులు, ఐ.పి.డి,

## సదుపాయాలు

- **ఓ.పీ.డి బ్లాక్ - 30,700 స్క్వ.మీ**
- **హాస్పటల్స్ బ్లాక్ - 960 బెడ్‌లు, ఐసీయూ 86 బెడ్‌లు, అత్యవసరం 50 బెడ్‌లు, ఓ.టి 24 గంటలు, సూపర్ స్పెషాలిటీ 15, స్పెషాలిటీ 10 విభాగాలు**
- **ఆయుష్ 30 బెడ్‌లు, 32,90 స్క్వ.మీలు**
- **ధర్మశాల 2138 స్క్వ.మీలు**
- **పార్కింగ్**

రాజధానిలోని వివిధ ప్రాంతాలలో ప్రాథమిక వైద్య కేంద్రాలు త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఈ ప్రాంతంలో ఉచిత వైద్య శిబిరాలు కూడా నిర్వహించనున్నామని డాక్టర్. రాకేష్ తెలిపారు. ఏది ఏమైనా మంగళగిరికి "ఎయిమ్స్" ఒక వరం అని స్థానికులు సంతోషం వ్యక్తం


వ్యాక్సీన్ గదిని ప్రారంభిస్తున్న మెడికల్ సూపరిటెండెంట్ డాక్టర్. రాకేష్ కక్కర్

చేస్తున్నారు. దీన్ని సద్వినియోగం చేసుకునే బాధ్యత మాత్రం రాష్ట్ర ప్రభుత్వం పై, మున్సిపల్ తదితర శాఖలపై, ప్రజలపై ఉంది.

ముఖ్యంగా రవాణా సౌకర్యాలు


2019-20 బ్యాచ్ ఆరంభం



నర్సింగ్ డే జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డైరెక్టర్ డాక్టర్. ముఖేష్ త్రిపాఠీ

కల్పించటంతో స్థానిక సంస్థలు గానీ, ఆర్‌టిసి గానీ స్పందించాల్సి ఉంది.

భాతరదేశ వ్యాప్తంగా విస్తరించి ఉన్న ఈ ప్రభుత్వ వైద్య కళాశాలల సముహంకు భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ శాఖ నిధులు సమకూరుస్తుంది. అండర్ గ్రాడ్యుయేట్, ప్రొస్ట్ గాడ్యుయేట్ వైద్య విద్యలో ఉన్నత స్థాయి బోధనను ఏర్పాటు చేశారు.

1956 లో తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఆలోచనల నుంచి "ఎయిమ్స్" ఆసుపత్రులు ఉద్భవించాయి.

పార్లమెంట్ చట్టం ద్వారా ఎయిమ్స్ సృష్టించబడింది. ఇప్పటికే ఢిల్లీ, భోపాల్, భువనేశ్వర్, జోద్‌పూర్, పాట్నా, రాయపూర్, రిషికేష్, నాగపూర్, హైదరాబాద్ లతో పాటుగా మంగళగిరి ప్రాంగణం కూడా ఈ ఆసుపత్రుల జాబితాలో చేరింది. వైద్యసేవలు క్వాలిటీగా ఉంటాయన్న నిర్వాహకుల నమ్మకం రానున్న సంవత్సరాలలో మనకు స్పష్టం కాగలదు

- బోస్
- కె.ఆర్

# అవయవదానం పై అపూర్వ చిత్రం గా రానున్న " తర్పయామి "

సమాజ చైతన్యం కోసమే అంటున్న సహ నిర్మాత అంబటి సమాజంలో అవయవదానం పై ఉన్న అపోహలు, మూఢనమ్మకాలను తొలగించడానికి సృజనాత్మకంగా తెర కెక్కి స్తున్న చిత్రమే "తర్పయామి "అని సహ నిర్మాత అంబటి మధు మోహన్ కృష్ణ అంటున్నారు. ఈమేరకు రాజధాని వార్తలు తో ఆయన మాట్లాడారు.

ఈ చిత్రానికి కథను సత్రాజు ప్రసన్న కుమార్ అందించగా, మరో సహ నిర్మాత శివలెంక పావనీ ప్రసాద్, జాతీయ అవార్డుల గ్రహీతలు మధు అంభట్ (దర్శకుడు),అతుల్ కులకర్ణి (హీరో ),ఆద్య కృష్ణ (హీరోయిన్ )ఐజక్ (సంగీత దర్శకుడు) పనిచేస్తున్నారని మధు తెలిపారు. నవ్యాంధ్రలో సినిమా పరిశ్రమ నిలదొక్కు కునేందుకు ఏపీ ఫిలిమ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా తాను కృషి చేస్తానని



చెప్పారు. మంగళగిరి లోని హేపీ రిసార్ట్స్ తో పాటుగా వివిధ జిల్లాల్లో సినిమా కు పనికివచ్చే అద్భుతమైన లొకేషన్స్ ఆంధ్రప్రదేశ్ లో ఉన్నాయని అన్నారు. అవయవదానం పై



సమాజంలో చైతన్యం కలిగించే విధంగా కథనం ఉంటుందని ఇది మరో "శంకరాభరణం " లా ప్రజలను అలరించగలదన్న నమ్మకం ఉందని ఆయనన్నారు. ఇంకా ఈ చిత్రంలో సీనియర్ దర్శకుడు కె.విశ్వనాథ్, సీనియర్ నటులు భాను ప్రియ, మంజుభార్గవి, శోభన తదితరులు నటిస్తున్నారని అంబటి తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో సినీపరిశ్రమ ను ప్రోత్సాహించేందుకు తాము "మధు ఫిలిమ్ స్టూడియోస్ "నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. చిత్రం పూర్తి చేసి ఏడు భాషల్లో కి డబ్ చేస్తున్నామని అన్నారు. మరో ప్రశ్నకు సమాధానంగా మాట్లాడుతూ తనకు సినిమా రంగం కొత్త కాదనీ 1975 నుంచి రంగంలో ఉన్నానని అన్నారు. సుమన్, విజయశాంతి జంటగా "మొండి మొగుడు "నిర్మించానని అన్నారు. ఇంకా పగబట్టిన కారు, షిర్డీ సాయిబాబా లీలలు చిత్రాలు నిర్మించినట్లుగా మధు మోహన్ తెలిపారు.

# కేంద్రం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది



**రాజధాని వార్తలు, విశాఖపట్నం :** పోలవరం ప్రాజెక్టులో చేపట్టిన 'రివర్స్ టెండరింగ్'లో రూ. 200 కోట్లు ఆదా అయిందంటే ఆహ్వానించదగ్గ పరిణామమేనని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు అన్నారు. ఖర్చు తగ్గించి పోలవరం నిర్మిస్తామంటే కేంద్రానికి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వంద రోజుల పాలనలో కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని అన్నారు. కార్పోరేట్‌లో పన్ను తగ్గింపుతో పెట్టుబడులు వస్తాయని తెలిపారు. పెట్టుబడులు రావటం వల్ల యువతకు ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2019-21, Cell 94406 62699, Email : rajadhanivartalu1@gmail.com